ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 191 గురువారం 17-07-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

# జలవివాదాలపై కమిటీ

## రెండు రాష్ట్రాల నిపుణులు, అధికారులతో ఏర్పాటు.. 21లోగా నియామకం

- రిజర్వాయర్ల ఔట్‌ఫ్లోల వద్ద టెలిమెట్రీలకు సుముఖం
- కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఏపీకి తరలింపు - గోదావరి బోర్డు హైదరాబాద్‌లో కొనసాగింపు
- శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు ఏపీ అంగీకారం - రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీలో నిర్ణయాలు



**న్యూఢిల్లీ/హైదరాబాద్, జూలై 16 :** తెలుగు రాష్ట్రాల్లోని కృష్ణా, గోదావరి నదులకు సంబంధించి జలవివాదాల పరిష్కారానికి ముందడుగు పడింది. రెండు రాష్ట్రాల్లోని ప్రాజెక్టుల సమస్యల సమగ్ర పరిష్కారానికిగాను కమిటీని నియమించాలని నిర్ణయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అధికారులు, సాంకేతిక నిపుణులతో ఈ కమిటీని ఈ నెల 21లోగా నియమించనున్నారు. ఈ మేరకు బుధవారం న్యూఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో జరిగిన రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు, కృష్ణా, గోదావరి జలాలకు సంబంధించి 13 అంశాలు ఎజెండాగా నిర్వహించిన ఈ సమావేశానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబునాయుడు.. నీటి పారుదల శాఖ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ అధికారులు హాజరయ్యారు. దాదాపు గంటన్నరపాటు జరిగిన ఈ సమావేశంలో రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాలు, నీటి నిర్వహణ పద్ధతులకు సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. వివాదాల పరిష్కారం కోసం కమిటీ ఏర్పాటుపై నిర్ణయంతోపాటు కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టుల నుంచి కాలువలకు వెళ్లే నీటి ప్రవాహాల తీరుతెన్నులను రియల్ టైంలో పర్యవేక్షించడానికి టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతోపాటు శ్రీశైలం డ్యామ్‌ను పరిరక్షించడానికి జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎసఏ) నివేదిక మేరకు మరమ్మతు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఇక కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)ను హైదరాబాద్ నుంచి ఏపీకి తరలించాలన్న నిర్ణయం కూడా జరిగింది. గోదావరి బోర్డును హైదరాబాద్‌లో కొనసాగిస్తూ.. కృష్ణా బోర్డు కార్యాలయాన్ని విజయవాడ లేదా అమరావతికి తరలించేందుకు ఇద్దరు సీఎం రేవంత్‌రెడ్డి, చంద్రబాబు అంగీకారం తెలిపారు.

**ఇది తెలంగాణ విజయం..**

తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలకు ఇరు రాష్ట్రాలు, జలశక్తి అధికారులు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులతో కమిటీ ఏర్పాటుకు నిర్ణయం జరిగిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కృష్ణా జలాల వినియోగంపై టెలీమెట్రీ యంత్రాల ఏర్పాటుకు, శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు ఏపీ అంగీకరించిందని చెప్పారు. ఇది తెలంగాణ సాధించిన విజయమన్నారు. శ్రమశక్తి భవన్‌లో ముఖ్యమంత్రుల సమావేశం అనంతరం ఢిల్లీలోని లీ మెరిడియన్ హెూటల్‌లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమారెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. సమావేశంలో బనకచర్లకు సంబంధించిన అంశాలేవీ ప్రస్తావనకు రాలేదన్నారు. గోదావరి-బనకచర్ల కడతామని ఏపీ అడిగితేనే కదా.. తాము అభ్యంతరం తెలిపేదని వ్యాఖ్యానించారు. అసలు ఎజెండాలో బనకచర్ల ప్రతిపాదనే లేదని, అలాంటప్పుడు ఆ ప్రాజెక్టును ఆపాలనే చర్చ ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. బనకచర్లపై తాము ఇప్పటికే ఫిర్యాదు చేశామని, తమ ఫిర్యాదును పరిగణలోనకి తీసుకుని పోలవరం అథారిటీ, సీడబ్ల్యూసీ, గోదావరి బోర్డు ఏపీ తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశాయని గుర్తు చేశారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థలు కూడా ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు లేవనెత్తాయని తెలిపారు. కృష్ణా, గోదావరి నదులపై ఉమ్మడి రాష్ట్రాల సమస్యలను చర్చించడానికి, గుర్తించడానికి ఇంజినీర్లు, నిపుణులతో కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీలో చర్చించిన తర్వాత మిగతా అంశాలు ముఖ్యమంత్రుల స్థాయిలో చర్చించాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. నీటి కేటాయింపులు, ప్రాజెక్టుల నిర్మాణం, పాత ప్రాజెక్టులకు అనుమతులు, నిర్మిస్తున్న ప్రాజెక్టులపై అభ్యంతరాలు.. వంటివన్నీ కమిటీ 30 రోజుల్లో గుర్తిస్తుందని అన్నారు. ఇది అపెక్స్ కమిటీ సమావేశం కాదని, కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశమని పేర్కొన్నారు.

వచ్చే ఏడాది దసరా నాటికి

# ఉప్పల్ ఫ్లైఓవర్ పూర్తి

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**హైదరాబాద్, ఉప్పల్, జూలై 16 :** వచ్చే ఏడాది దసరా నాటికి ఉప్పల్-నారపల్లి ఫ్లైఓవర్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో పీవీ ఎక్స్‌ప్రెస్ హైవే తరువాత అతిపెద్ద ఫ్లైఓవర్‌గా ఉప్పల్-నారపల్లి ఫ్లై ఓవర్ ఉంటుందని చెప్పారు. బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో కలిసి మంత్రి క్షేత్రస్థాయిలో ఉప్పల్ ఫ్లై ఓవర్ పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కి.మీ. మేర నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. 2017లో ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల మొదలైతే అనేక అవరోధాలతో పనుల్లో జరిగిన జాప్యంతో వరంగల్, యాదగిరిగుట్ట, భువనగిరి వైపు వెళ్ళే ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేంద్ర మంత్రి నితిన్ గడ్కరితో ఉన్న పరిచయాలతో ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి కాంట్రాక్టర్‌ను మార్చి పనులు కొత్త వారికి ఇప్పించామన్నారు.

**టీడీఎఫ్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు కోమటిరెడ్డికి ఆహ్వానం**

అమెరికాలో ఆగస్టు 8, 9, 10 తేదీల్లో జరిగే తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరమ్ (టీడీఎఫ్) సిల్వర్ జూబ్లీ వేడుకలకు రావాలని కోరుతూ ఫోరమ్ ప్రతినిధులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఆహ్వానం అందించారు. ఈ మేరకు బుధవారం సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# బీసీ రిజర్వేషన్లకు రోల్ మోడల్.. తెలంగాణ

అందులో భాగం కావడం నా అదృష్టం
ఏఐసీసీ ఓబీసీ సలహా మండలి భేటీలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్




**హైదరాబాద్, జూలై 16**

బీసీ రిజర్వేషన్ల అంశంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. 'మనమెంతో.. మనకంత' అన్న రాహుల్‌గాంధీ నినాదాన్ని సమగ్రంగా అమలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల చర్యలూ తీసుకుందన్నారు. విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలంటూ అసెంబ్లీలో బిల్లులను ఆమోదించి.. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు వీలుగా కేంద్రానికి పంపామని గుర్తు చేశారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేస్తూ ఆర్డినెన్స్ తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అలాంటి చరిత్రాత్మక ఘట్టంలో తనకూ భాగస్వామ్యం దక్కడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. బెంగళూరులో బుధవారం కర్ణాటక సీఎం సిద్దరామయ్య అధ్యక్షతన ఏఐసీసీ ఓబీసీ సలహా మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కామారెడ్డి సభలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హెూదాలో బీసీ డిక్లరేషన్‌ను తాను ప్రతిపాదించానని, ఆ సభకు సిద్దరామయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారని గుర్తు చేశారు. ఇప్పుడు టీపీసీసీ అధ్యక్షుడి హెూదాలో బీసీ రిజర్వేషన్ కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డితోపాటు సైనికుడిలా పనిచేస్తున్నానన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అగ్రకులానికి చెందిన వారైనా బీసీ రిజర్వేషన్ అమలుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఏఐసీసీ ఓబీసీ సలహా మండలి సమావేశాన్ని అక్టోబరు నెలలో హైదరా బాద్‌లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పార్టీ నేతలు వి.హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌తో భారీ నష్టమే

## అంగీకరించిన మావోయిస్టులు.. ఫ్లెక్సిబుల్ యుద్ధానికి పిలుపు.. గత ఏడాది 357 మంది మృతి

- ఈ నెలాఖరు నుంచి అమర వీరుల వారోత్సవాలు - మావోయిస్టుల నివేదికలో వెల్లడి - పోలీసు లెక్కల్లో 217 మరణాలే?

**హైదరాబాద్, జూలై 16:** వచ్చే ఏడాది మార్చికల్లా మావోయిజాన్ని నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఈ క్రమంలో ప్రారంభించిన 'ఆపరేషన్ కగార్'తో తమకు భారీ నష్టమే జరిగినట్లు మావోయిస్టు పార్టీ అంగీకరించింది. ఈ మేరకు సీపీఐ(మావోయిస్టు) పార్టీ కేంద్ర కమిటీ జూన్ 23న 22 పేజీల ఓ నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం.. గత ఏడాది మొత్తం 357 మంది మావోయిస్టులు పోరాటంలో చనిపోయారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజ్ మే 20న ఛత్తీసగఢ్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన నేపథ్యంలో.. ఇకపై అనుసరించాల్సిన కొత్త వ్యూహాలను ఈ నివేదికలో మావోయిస్టు నేతలు వివరించారు. 1967లో పశ్చిమబెంగాల్‌లోని నక్సల్బరీలో మొదలైన నక్సలిజం ఉద్యమం.. ఛత్తీసగఢ్, ఝార?ండ్, బిహార్, ఒడిసా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలకు విస్తరించిన విషయం తెలిసిం దే..! ఇది దేశానికి అతిపెద్ద అంతర్గత భద్రత సమస్యగా కేంద్రం భావించింది. ఈ క్రమంలో చేపట్టిన ఆపరేషన్లతో గత ఏడాది 357 మంది నక్సలైట్లు మరణించినట్లు, వీరిలో 136 మంది మహిళలున్నట్లు మావోయిస్టు పార్టీ తాజా నివేదిక స్పష్టం చేసింది. నలుగురు మావోయిస్టులు ఆరోగ్య సమస్యలతో, ఒకరు ప్రమాదంలో చనిపోయారని పేర్కొంది. "357 మందిలో.. 80 మందిని నకిలీ ఎన్‌కౌంటర్‌లో హతమార్చారు. మరో 269 మంది పోలీసు బలగాల ముట్టడిలో చనిపోయారు. వీరిలో బస్వరాజ్‌తో కలిపి.. నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు, 16 మంది రాష్ట్ర స్థాయి నాయకులు, 17 పీఎల్‌జీఏ సభ్యులు, ఆరుగురు ప్రజా విభాగానికి చెందినవారు, 34 మంది సాధారణ ప్రజలు ఉన్నారు. మరో 36 మందికి సంబంధించిన సమాచారం తెలియదు" అని ఆ నివేదిక స్పష్టం చేస్తోంది. అయితే.. పోలీసుల రికార్డులు మాత్రం గత ఏడాది 217 మంది



మావోయిస్టులు చనిపోయినట్లు చెబుతున్నాయి. ఈ ఏడాది ప్రథమార్థానికి ఆ సంఖ్య 460కి చేరినట్లు వివరిస్తున్నాయి.

**వైఫల్యాలకు కారణాలు..**

ప్రభుత్వాలు నక్సల్స్ ఆపరేషన్లకు 20వేల మంది జవాన్లను మోహరించగా.. తమ గెరిల్లా యుద్ధ నియమాలు, రహస్య విధానాలు సరిగ్గా అమలవ్వకపోవడంతో దెబ్బతిన్నట్లు నివేదిక పేర్కొంది. "ఒకచోట ఉండొద్దు.. గాలిలా విస్తరించాలి. నీటిలా ప్రవహించాలి.. శత్రువు శక్తిమంతంగా ఉన్నప్పుడు .. బలగాన్ని కాపాడుకుంటూ పోవాలి" అనే వ్యూహాన్ని విస్మరించడం వల్ల నష్టం జరిగినట్లు విశ్లేషించింది.

**ఫ్లెక్సిబుల్ యుద్ధమే మార్గం?**

తమ పోరు కొనసాగుతుందని మావోయిస్టు పార్టీ తన తాజా నివేదికలో స్పష్టం చేయగా.. ఇకపై ఫ్లెక్సిబుల్ యుద్ధ పద్ధతులను అవలంభించాలని నిర్ణయించినట్లు తెలిపింది. అంటే.. బలగాలతో నేరుగా తలపడకుండా.. వీలు చిక్కినప్పుడు గెరిల్లా పోరాటాలు, లేదంటే.. మందుపాతరలతో నష్టం కలిగించడం వంటి చర్యలు ఉత్తమమని భావిస్తున్నట్లు తెలుస్తోంది. 'పీఎల్‌జీఏని బలోపేతం చేసి, పార్టీని రక్షించుకోవాలి. గత ఏడాది పీఎల్‌జీఏకి చెందిన 75 మంది చనిపోగా.. 130 మంది గాయపడ్డారు' అని ఆ నివేదిక వివరిస్తోంది. అమరులను స్మరించుకుంటూ.. ఈ నెల 28 నుంచి ఆగస్టు 3 వరకు 'అమరవీరుల వారోత్సవాల'ను నిర్వహించాలని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది.

# నేడు, రేపు భారీ వర్షాలు..

పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్

**హైదరాబాద్, జూలై 16 :**



తెలంగాణలోని పలు జిల్లాల్లో గురు, శుక్రవారాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసినట్లు పేర్కొంది. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, జనగాం, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

**ప్రాజెక్టులకు కొనసాగుతున్న వరద**

శ్రీశైలం, నాగర్జునసాగర్ ప్రాజెక్టులకు వరద నిలకడగా కొనసాగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు వద్ద 48,143 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతుండగా విద్యుదుత్పత్తి, పోతిరెడ్డిపాడు, ఎంజీకేఎల్ఐ ద్వారా 89,938 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 215.81 టీఎంసీలు కాగా ప్రస్తుతం 197.46 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి దిగువకు నీటి విడుదలను అధికారులు పెంచారు. జూరాల వద్ద 20 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతుండగా 41 వేల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ పరివాహకంలో వరద పెరుగుతుండటంతో దిగువ ప్రాజెక్టులను ఇన్‌ఫ్లోలు పెరిగే అవకాశం ఉంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద ఇన్‌ఫ్లో 65,900 క్యూసెక్కులు కాగా నీటిమట్టం 558.70 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా బుధవారం నాటికి 229.3671 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

# అమెరికా నుంచి మీ ఫోన్లను తెప్పించండి

ప్రభాకర్‌రావుకు సిట్ ఆదేశాలు..8 గంటల పాటు విచారణ



**హైదరాబాద్, జూలై 16:**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు బుధవారం మరోమారు సిట్ విచారణకు హాజరయ్యారు. ట్యాపింగ్ జరిగినప్పుడు ప్రభాకర్ రావు వాడిన అధికారిక సెల్‌ఫోన్‌ను మాత్రమే ఆయన సిట్‌కు అందజేశారు. ల్యాప్‌టాప్, ట్యాబ్‌లలో డాటాను ఆయన డిలీట్ చేయడంతో.. సిట్ అధికారులు ఎఫ్ఎసఎల్ విశ్లేషణ, డాటా రికవరీకి పంపారు. అయితే.. ప్రభాకర్‌రావు ట్యాపింగ్ సమయంలో వాడిన రెండు సెల్‌ఫోన్లను అమెరికాలోనే వదిలేశారు. దీంతో.. "మీ ఫోన్లను అమెరికా నుంచి తెప్పించండి.." అంటూ సిట్ అధికారులు ప్రభాకర్‌రావును ఆదేశించారు. అధికా రులు ఆయనను దాదాపు 8 గంటల పాటు ప్రశ్నించి నా.. విచారణకు సహకరించలేదని తెలిసింది. ఎస్ఐబీలో ఆధారాలను ధ్వంసం చేయడం, అక్రమంగా మోసపూరితంగా పలువురి ఫోన్లను ట్యాపింగ్ చేయడం, ప్రభాకర్‌రావు వాడిన ఎలక్ట్రానిక్ పరికరాలపై సిట్ అధికారులు ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలిసింది.

# యాదగిరిగుట్ట రైల్వే ప్రాజెక్టుకు రూ.100 కోట్లు

## కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఎంపీ చామల కృతజ్ఞతలు

**న్యూఢిల్లీ, జూలై 16:** ఘట్‌కేసర్- యాదగిరి గుట్ట ఎంఎంటీఎస్ రైలు ప్రాజెక్టు పనుల నిమిత్తం రూ.100 కోట్లు కేటాయించినట్టు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. ఈ మేరకు భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డికి బుధవారం లేఖ ద్వారా తెలిపారు. సుమారు 33 కి.మీ మేర ఉన్న మూడో లైన్ మార్గం కోసం కేటాయించిన రూ.412 కోట్లు విడుదల చేయాలని గత పార్లమెంట్ సమావేశాల్లో జీరో అవర్‌లో ఎంపీ చామల కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో చామలకు కేంద్ర మంత్రి లేఖ రాశారు. 'ఏప్రిల్ 3న



జీరో అవర్ సందర్భంగా ఘట్‌కేసర్- యాదగిరి గుట్ట రైలు మార్గం కోసం రూ.412 కోట్లు విడుదల చేయాలని మీరు కోరారు. 2016లో ఎంఎంటీఎస్ కింద ఖర్చు భాగస్వామ్య ప్రాతిపదికకు ఆమోదం లభించింది. కానీ.. రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు డిపాజిట్ చేయకపోవడంతో ప్రాజెక్టు ప్రారంభించలేకపోయాం. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు పూర్తిగా రైల్వే శాఖ నిధులతో చేపడుతున్నాం. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రాజెక్టు కోసం రూ.100 కోట్లు కేటాయిస్తున్నాం' అని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అశ్వినీ వైష్ణవ్, కేంద్ర రైల్వే సహాయ మంత్రి రవనీత్ సింగ్‌కు ఎంపీ చామల కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యం

## ఎమ్మెల్యే మేఘారెడ్డి



**తొలి సమయం.. వనపర్తి జులై 16**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని నేడు గ్రామాలలో హామీల అమలుతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారుబుధవారం ఖిల్లా గణపురం మండల కేంద్రంలో ఖిల్లగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో పల్లె ప్రకృతి వనం వద్ద నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారుఅనంతరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అలనాటి వేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు అనంతరం మండల కేంద్రంలోని పి ఎసి ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని అన్నదాతలకు మంజూరైన రాయితీ రుణాల కు సంబంధించిన పత్రాలను అందజేశార ౦కాంగ్రెస్ ప్రభుత్వం అధికారుల్లోకి వచ్చాక అన్నదాతలకు కావలసిన అన్ని రకాల పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారుసింగిల్ విండో బ్యాంకుల నుంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గోల్డ్ లోన్, వ్యవసాయ రుణాలు, దీర్ఘకాలిక రుణాలను అందజేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారుకార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, క్యామరాజు వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వెంకట్రావు, సాయిచరణ్ రెడ్డి, క్యామ వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్, ఆగారం ప్రకాష్, గంజాయి రమేష్, మనాజిపేట సతీష్, సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అధినేత్రి మహిళా నాయకత్వ శిబిరం

## పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

**తొలి సమయం తొర్రూరు జూలై 16**

హన్మకొండ డి కన్వెన్షన్ సెంటర్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అధినేత్రి మహిళా నాయకత్వ శిబిరం ఎంతో ఘనంగా జరిగింది. ఈ శిబిరం టీపీసీసీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు నిర్వహించబడింది..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట శాసన సభ్యురాలు శ్రీ కె.ఆర్. నాగరాజు హన్మకొండ మేయర్ గుండు సుధారాణి కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి మరియు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు..కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఝాన్సి రాజేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరానికి శుభారంభం చేశారు. అనంతరం ఆమె ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీలో మహిళా నాయకత్వానికి ఇచ్చే ప్రాధాన్యతను స్పష్టంగా వివరించారు..ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.ఇదే నిజమైన నాయకత్వ శిక్షణకు అవశ్యకమైన వేదిక. మన కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మహిళా సాధికారతకు ముందుగానే నిలిచింది. ఇందిరాగాంధీ సోనియా గాంధీ , ప్రియాంక గాంధీ లాంటి గొప్ప నాయకురాళ్లు అందరికీ ఆదర్శం. అలాంటి వారిని చూసి మరిన్ని యువతులు రాజకీయాల్లోకి రావాలి. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా మహిళలకు అవకాశాలు కల్పిస్తూ వస్తోంది. ఇప్పుడు మన బాధ్యత %-% ప్రతి గ్రామంలో, మండలంలో సమర్థ మహిళా నాయకత్వాన్ని ఏర్పరచడం. మీరు మహిళలైతే



రాజకీయాల్లోకి రావడానికి వెనకడుగు వేయకండి. మేము మద్దతుగా ఉంటాం..యువతీ మహిళలకు రాజకీయ అవగాహన, నాయకత్వ విలువలపై శిక్షణ. టీపీసీసీ స్థాయిలో మహిళా శక్తిని సమీకరించి, స్థానిక స్థాయిలో బలమైన నాయకత్వాన్ని నిర్మించాలనే దిశగా చర్చలు. రాబోయే ఎన్నికల్లో మహిళలకు మరింత ప్రాధాన్యత ఇచ్చే విధానంపై టీపీసీసీ ప్రణాళికలు. ఈ సందర్భంగా పలువురు మహిళా నాయకులు కూడా తమ అభిప్రాయాలను పంచుకున్నారు. కార్యక్రమం చివర్లో మహిళా నాయకులకు బహుమతులు మరియు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. శిబిరం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మరింత బలోపేతమవుతుందని, నాయకత్వ భవిష్యత్తును దృఢంగా నిర్మిస్తుందని భావన వ్యక్తమైంది..

# ఇల్లందులో భారీ ర్యాలీ

**తొలి సమయం, ఇల్లందు.జూలై, 16.**

సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా(మాస్ లైన్)కేంద్ర నాయకులు రాయల చంద్రశేఖర్, ధళ నేత ఎల్లన్న, గండి యాదన్న ల స్థూపాల ఆవిష్కరణ.ఇల్లందులో భారీ ర్యాలీ,సోషలిస్ట్ విప్లవం కోసమే రాయల చంద్రశేఖర్ జీవితమంతా పోరాడారు.ప్రదీప్ సింగ్ ఠాగూర్ మాస్ లైన్ పార్టీ కేంద్ర కార్యదర్శి,పోటు రంగారావు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి.రాయల చంద్రశేఖర్, ఎల్లన్న,యాదన్న లు తమ జీవితమంతా పీడిత ప్రజల పక్షాన నిలబడి సోషలిస్ట్ విప్లవం కోసమే జీవితం అంతా పోరాడారని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ మొదటి వర్ధంతి సభ సందర్భంగా ఇల్లందు పట్టణం జెకె కాలనీలో ఏర్పాటుచేసిన స్మారక స్థూపం వద్ద నివాళులర్పించి ప్రభుత్వ వైద్యశాల, జగదాంబ సెంటర్, పాత బస్టాండ్ సెంటర్ మీదుగా చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవనం వరకు ర్యాలీగా వచ్చి ట్రస్ట్ భవనం కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన రాయల చంద్రశేఖర్ ఎల్లన్నల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించి వర్ధంతి సభ నిర్వహించారు. కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ విప్లవ జీవితంపై ముద్రించిన పుస్తకం ఆవిష్కరించారు. చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్ లో చంద్రశేఖర్ మీటింగ్ హాల్ నామకరణం చేసి ప్రారంభించారు.అనంతరం జరిగిన సభలో వారు పాల్గొని మాట్లాడుతూ నేడు దేశంలో బీజేపీ ఆర్ఎస్ఎస్ లు మైనార్టీలను శత్రువులుగా ఎంచుకొని వేటాడి చంపుతున్నారు అని అన్నారు.పౌర



ప్రజాస్వామిక హక్కులను కాల రాస్తూ దాడులకు తెగపడుతూ భారత రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్నారని దేశంలో ఒక్క శాతం ఉన్న కార్పొరేట్ శక్తులకు దేశ సంపద సహజ వనరులను తాకట్టు పెడుతూ ప్రశ్నించిన వారిని అర్బన్ నక్సలైట్లుగా ముద్ర వేసి జైల్లో కుక్కుతున్నారని అన్నారు. పక్కనే ఉన్న బస్తర్ చతిస్గడ్ ఏరియాలో అమాయక ఆదివాసులను చంపుతూ రక్తంపుటేరులు పారుస్తున్నారని మధ్య భారతంలో భారత రాజ్యాంగం అమలు కావడంలేదని అన్నారు.రైతు ఉద్యమాలను, కార్మిక ఉద్యమాలను నీరుగారుస్తూ హక్కుల కాలరాస్తున్న సందర్భంలో కామ్రేడ్ చంద్రశేఖర్ మరణించడం రైతు ఉద్యమాలకు సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీకి తీరని లోటని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ అధ్యక్షత వహించారు. సిపిఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య,రమక్క,కేజీ రామచందర్,చిన్న చంద్రన్న, చంద్రశేఖర్ జీవిత సహచరి విమల, కెచ్చల రంగారెడ్డి,ముద్ద బిక్షం, నాయిని రాజు, జగ్గన్న,అమర్ల పూడి రాము, అజ్మీర బిచ్చ, కొత్తపల్లి రవి, జాటోత్ కృష్ణబుర్ర వెంకన్న, యాకూబ్ శావలి, రేస్ బోసు, పి డి ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో బూత్ లెవెల్ ఆఫీసర్ బిఎల్ఓలకు శిక్షణ తరగతులు

## శిక్షణ తరగతులు నిర్వహించిన ఆర్డీవో దామోదర్ రావు, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం జూలై 16,**

భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నందు భారత ఎన్నికల సంఘం బూతు స్థాయి అధికారులకు మంగళవారం జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమంలో భాగంగా భద్రాచలం నియోజకవర్గం 119 బూత్ లెవెల్ ఆఫీసర్ బిఎల్ఓ లకు శిక్షణ తరగతులు ప్రభుత్వ భద్రాచలం డిగ్రీ కాలేజ్ నందు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో దామోదర్ రావు మాట్లాడుతూ బిఎల్ఓ లకు జరుగుతున్న శిక్షణ తరగతులలో భద్రాచలం నియోజకవర్గంలలో ఉన్న బిఎల్ఓ లకు ప్రతి బి ఎల్ వో వారి విధుల పట్ల పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలి ఓటర్కు ఏ విధంగా సహాయం చేయగలరో ప్రతి ఓటరు ఓటర్ లిస్టులో నమోదయ్యే విధంగా చూసుకోవాలని మరణించిన ఓట్లు గాని శాశ్వతంగా గ్రామం నుంచి వెళ్లిపోయిన వారిని ఓటర్ లిస్ట్ లో నుంచి తీసివేసి ఎన్నికల ఓటర్ లిస్ట్ తయారు చేయాలని మంగళవారం బిఎల్ఓ లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిర్ధవార్ బి నర్సింహారావు, సీనియర్ అసిస్టెంట్ వరలక్ష్మి. మాధవి భద్రాచలం తాసిల్దార్ సిబ్బంది, భద్రాచలం బిఎల్ఓలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# బాధ్యతలకై నిలబడు-హక్కులకై కలబడు

## టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు బి వెంకటరామ్.



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 16.**

టి .పి. టి.ఎఫ్ ఇల్లందు మండల శాఖ ఆధ్వర్యం క్యాంపెయిన్ లో మండల అధ్యక్షులు బి వెంకట్రా%శీ% మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు అవుతోంది గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఉద్యోగస్తులకు శాపంగా మారాయి. విద్యారంగా మరియు సామాజిక ప్రయోజనాల కొరకు ఉద్యమ కార్యచరణలో భాగం కావాలని కోరారు. విద్యారంగంలో ముంచుకొస్తున్న కార్పొరేట్ ముప్పును, నష్టాలను,గమనించి టి పి టి ఎఫ్ ఎప్పటికప్పుడు ఎండ కడుతుంది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలో రాగానే ఉద్యోగస్తుల పిఆర్సి డీఎలను చెల్లిస్తామని హామీ ఇచ్చిన సంగతి నీటి మీద రాతలైనాయి. ఐటీడీఏ ఆశ్రమపాఠశాలలో భాషా పండితులకు, పిటి పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతి కల్పించాలని కోరారు. క్యాంపెన్లో పాల్గొన్న మండల ప్రధాన కార్యదర్శి పి సర్వేశ్వరరావు , జిల్లా కౌన్సిలర్ డి ఈశ్వర్ , ఉపాధ్యక్షురాలు డిబికె పూర్ణిమ, కే లక్ష్మీనారాయణ , వి శ్రీను పాల్గొన్నారు. "బాధ్యతలకై నిలబడు -హక్కులకై కలబడు "అనే నినాదంతో సాగాలని సంఘ నాయకులు తెలియజేశారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న సమస్యలు పట్టించుకోవడం లేదు

## సంజీవ్ నాయక్, బారాస రాష్ట్ర నాయకులు .



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 16.**

ఇల్లందులో నిర్వహించిన బారాస ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర నాయకులు సంజీవ్ నాయక్ పాల్గొని మాట్లాడారు.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ఉన్నారా ప్రజలను విచ్చినం చేసేందుకు ఉన్నారా అని ప్రశ్నించారు... ప్రజా సమస్యలను వారు పట్టించుకోరా అని ప్రశ్నించారు.సీతారామ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సస్యశ్యామలం చేయాలని బారాస అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని... ఇల్లందు నియోజకవర్గానికి సాగునీరు అందించే వరకు బారాస కృషి చేస్తుందని పోరాటాలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందా లేదా ప్రజలు గమనించాలన్నారు. పదేళ్ల పాలనలో అనేక హామీలను తమ పార్టీ అమలు చేసిందన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేసీఆర్ ను విమర్శిస్తూ చేసిన ప్రదర్శన తీరును సంజీవ్ నాయక్ విమర్శించారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్ట్ కార్డు ద్వారా అర్జీ




**తొలి సమయం, ఇల్లందు.జూలై, 16.**

ఈరోజు పి డి ఎస్ యు జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణంలోని జూనియర్ డిగ్రీ కాలేజీలో తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని విద్యార్థులతో కలిసి ఉత్తరాలు వ్రాయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జె.గణేష్ మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధి ప్రధాన ఎజెండాగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఇచ్చిన హామీలను మర్చిపోయింది అన్నారు దాదాపు రాష్ట్రంలో 8,000 కోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్లు పెండింగ్ లోనే ఉన్నాయని అన్నారు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్లు విడుదల చేయని కారణంగా డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించడానికి డబ్బులు ఉన్నాయి కానీ విద్యార్థులకు రియంబర్స్మెంట్ ఇవ్వడానికి డబ్బులు లేవని విమర్శించారు విద్యారంగం నిర్లక్ష్యం చేస్తే కెసిఆర్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా పడుతుందన్నారు తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫ్రీయంబర్స్మెంట్లను విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు ఈ.ప్రశాంతి నాయకులు పి.ప్రవళిక. నరేష్ సిద్దు. రాము. లోకేష్. తదితరులు పాల్గొన్నారు .

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ఇది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం
- ఇందిరమ్మ పాలన పేదల ఆశలకు నిజమైన భరోసా
- మహిళా స్వయం శక్తి సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ
- ఇందిరా మహిళా శక్తి సంబరాల సభలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట జూలై 16**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలో దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో గిరిజన జూనియర్ కళాశాల మైదానం లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం నుండి అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి, అశ్వరావుపేట, దమ్మపేట, చంద్రుగొండ మరియు ములకలపల్లి మండలాల మహిళా స్వయం శక్తి సంఘాలకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన సభకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన మరియు మహిళా శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల శాఖ అధికారిణి స్వర్ణలత లేనినా అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలో మహిళా స్వయం శక్తి సంఘాలు మరియు అంగన్వాడి కేంద్రాల ద్వారా మహిళల అభ్యున్నతకి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు మహిళలకు అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత కో సం ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుంటోంది అన్నారు. వడ్డీ లేని రుణాలు తో పాటు, మహిళల కోసం ప్రత్యేకంగా తీసుకువచ్చిన బీమా భద్రత పథకాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సబ్సిడీ బియ్యం వంటి పథకాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనం, అని తెలిపారు .గత ప్రభుత్వం పాలనలో ఎనిమిది లక్షల కోట్ల అప్పు తెచ్చి కాలేశ్వరం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టులు ఎంతో అద్భుతం అని చెప్పిన అవి ఏ పేదవాడికి ఉపయోగపడలేదని, పేదల జీవితాల్లో అసలు మార్పే రాలేదన్నారు. ఏ రాష్ట్ర ప్రభుత్వము చేయని విధంగా ప్రజల దీవెనలతో ఈ రోజు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆడబిడ్డలకు భరోసా ఇచ్చే ప్రభుత్వంగా రూపాంతరం చెందింది, అని అన్నారు. గత ప్రభుత్వం 3075 కోట్లు పావలా వడ్డీకి సంబంధించిన బకాయిలు చెల్లించలేదని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాతరాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకూ 865 కోట్లు పావల వడ్డీ కింద మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేశామన్నారు. అదేవిధంగా, మహిళా సభ్యుల బీమా పథకాన్ని పునరుద్ధరించి, సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.10 లక్షల బీమా భద్రత కల్పించినట్లు చెప్పారు.గత పాలనలో 18%-%60 ఏళ్ల వయస్సులో మాత్రమే మహిళా స్వయం శక్తి సంఘాల్లో సభ్యత్వం ఉండేదని, ఇప్పుడైతే 15%-%65 ఏళ్ల మహిళలు సభ్యులయ్యే అవకాశం కల్పించినట్లు మంత్రి తెలియజేశారు. ఇది లక్షలాది మంది మహిళలకు లబ్ధి చేకూరుస్తుందని చెప్పారు.పేదలకు ఇళ్ల నిర్మాణం ప్రధాన ప్రాధాన్యతగా తీసుకున్న ప్రభుత్వం మొదటి విడతలో అశ్వరావుపేట నియోజకవర్గానికి 4,500 ఇళ్లను మంజూరు చేసిందన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతామని వెల్లడించారు.అలాగే, మహిళల అభివృద్ధికి దోహదపడేలా వెయ్యి సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా సంఘాల పేరుపై బస్సుల కొనుగోలు వంటి ఆవిష్కరణాత్మక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం పేదవాడి పొట్ట నింపుకునే తెల్ల కార్డు ఇవ్వడం మర్చిపోతే ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వం రేషన్ కార్డ్ మాత్రమే కాకుండా దొడ్డు బియ్యం స్థానంలో ఆడబిడ్డలకి సన్నబియ్యం ఇస్తామని చెప్పి ఇస్తున్న




ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో తాటాకు ఇల్లు ఉండే ప్రతి గూడాన్ని ప్రత్యక్షంగా చూసి పేదవాడి బాధలు ఆవేదనను తీర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. చాలా సంవత్సరాలుగా గిరిజన ప్రాంతంలో గిరిజనులు గిరిజన ఇతరులు సాగు చేస్తున్న పోడు భూమి దారులను ఇబ్బందులకు చేయవద్దని అధికారులు అత్యుత్సాహంతో వారిని ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేది లేదని మంత్రి తెలిపారు. పేదవాడికి సాయం చేసే, వాడికి అండగా ఉండి పేదవాడి కన్నీరు తుడిచే ప్రభుత్వం పేదోడికి భరోసా ఇచ్చే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని మంత్రి అన్నారు.

**మహిళల అభివృద్ధికే ప్రభుత్వం కట్టుబడి ఉంది -**

**అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ..**

మహిళా శక్తి మహిళల సాధికారతను లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది అన్నారు. గడపగడపకు నూతన ఇళ్లు నిర్మించి 'ఇందిరమ్మ రాజ్యం'ను తిరిగి తీసుకొస్తున్నాం, అని వివరించారు. "భూముల విషయంలో సంవత్సరాలుగా ఎదురవుతున్న సమస్యలకు భూభారతి ద్వారా ప్రక్షాళన స్థిరమైన పరిష్కారాలను తీసుకొస్తున్నాం తెలిపారు . దీనివల్ల రైతులకు, పేదలకు ఎంతో ఊరట కలిగింది అన్నారు. ఈ మారుమూల గిరిజన ప్రాంతమైన అశ్వరావుపేట నియోజకవర్గానికి ఇతర ప్రాంతాల కంటే ఎక్కువగా ఇళ్లు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహిళా సంఘాల అభివృద్ధి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా శక్తి పథకాల అమలు జరుగుతోందని తెలిపారు.ఇది కేవలం శుభారంభం మాత్రమే. రాబోయే రోజుల్లో మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి మరిన్ని అవకాశాలు కల్పించబోతున్నాం అన్నారు. అనంతరం అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలోని 219 మహిళా స్వయం శక్తి సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం 21.5 కోట్లు, 3255 స్వయం శక్తి సంఘాలకు వడ్డీ లేని రుణాల క్రింద 3.23 కోట్లు మరియు రుణబీమా కింద 9 స్వయం శక్తి సంఘాలకు ఆరు లక్షల 88 వేల రూపాయల చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందించారు. అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలోని నూతనంగా మంజూరైన కొత్త రేషన్ కార్డులు 1393 మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, డీఎస్ఓ రుక్మిణి, దమ్మపేట తాసిల్దార్ భగవాన్ రెడ్డి మరియు మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి కాలి గోటికి సరిపోవు

**జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

**శ్రీనన్న గురించి మరోసారి మాట్లాడితే నాలుక తెగ కోస్తాం**

**కెసిఆర్ కు మందుపోసి మంత్రి అయిన నువ్వా మాట్లాడేది**

**స్థాయి మరచి మాట్లాడితే ఖబడ్దార్**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 16**

తెలంగాణ ఉద్యమాన్ని అడ్డు పెట్టుకుని కోట్లు వెనకేసుకున్న జగదీష్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదని మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, కోనేరు పూర్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చికటి కార్తీక్ అన్నారు. భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద కాంగ్రెస్ పార్టీ అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతు పొంగులేటి నల్గొండ జిల్లాలో ఆయన ఎలాంటి వారో అందరికి తెలుసని బీఆర్ఎస్ హయాంలో అధికారాన్ని దుర్వినియోగం చేసిన జగదీశ్ రెడ్డి గతంలో రబ్బర్ చెప్పులు, డొక్కు స్కూటర్పై తిరిగిన వ్యక్తి లక్షల కోట్లు ఎలా సంపాదించాడో అందరికి తెలుసన్నారు.

మోటార్ లు దొంగతనం చేసిన జగదీష్ రెడ్డి గత ప్రభుత్వ పాలనలో కెసిఆర్ కు మందు గ్లాసులు అందిస్తు వేల కోట్లు దోచుకున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాళ్ళు మొక్కి అవసరాలు తీర్చుకున్న జగదీష్ రెడ్డి మరోసారి మంత్రి పొంగులేటి



శ్రీనివాస్ రెడ్డి గురించి కారుకూతలు కూస్తే జగదీష్ రెడ్డి నాలుక తెగ కోస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే, టెలికాం బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బోదాసు కనకరాజు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, పితాంబరం, మాజీ కౌన్సిలర్స్ తలుగు అనిల్, సుందరరాజు, పరమేష్ యాదవ్, సుజాతనగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, చుంచుపల్లి మండల మాజీ కున్సోత్ కిషన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జయప్రకాశ్, మాధవ్ రావు, బండ వెంకటేశ్వర్లు, గొల్ల శ్రీను, పైడా ప్రసాద్, చిమట నాగేశ్వరావు, లోసెట్టి నాగార్జున, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు హైమావతి, వాణి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల సత్యనారాయణ రెడ్డి, తాటి పవన్, గులాం మతిన్, రామ్మూర్తి, వాంకుడోత్ శ్రీకాంత్, సాయిప్రకాష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

**బచ్చన్నపేట జులై 16 తొలి సమయం న్యూస్**

బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన బందెల రమేష్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా విషయం తెలుసుకొని ఆర్ వి ఎం ఆస్పత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి నేనున్నానని మనో ధైర్యం చెప్పి వైద్య ఖర్చులకు గాను 5000 ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ ట్రైలర్ వృత్తి చేసుకుంటూ



రేక్కాడితే గాని డొక్కాడని రమేష్ కు ఆర్థిక సాయం అందించిన గాను అతని కుటుంబ సభ్యులు శివకుమార్ గారికి ధన్యవాదాలు తెలిపారు పరామర్శించిన వారిలో వంచ వెంకట్ రెడ్డి ఎలికట్టే శ్రీనివాసు గౌడ్ కందుకూరి కనకరాజు గూడెంల నరసింహులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలను పంపిణీ కార్యక్రమం



**తొలి సమయం తొర్రూరు జూలై 16**

దేవరుప్పుల మండల కేంద్రంలోని అక్షర గార్డెన్ లో ప్రభుత్వ పథకాల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొని లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపికైన నిరుపేద కుటుంబాలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రభుత్వ మంజూరు పత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా, ప్రజా ఉద్దేశ్యానికి అనుగుణంగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.ఇల్లు అన్నది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక ప్రధానమైన అవసరం. ఇది కేవలం గృహం కాదు, ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవాన్ని తీసుకొచ్చే ఆశ్రయం. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి దిశానిర్దేశంలో నిరుపేద కుటుంబాలకు ఇంటి కలను నెరవేర్చే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని మళ్లీ ప్రారంభించింది. ఈరోజు మంజూరు అయిన పట్టాల వల్ల ఎంతోమంది కుటుంబాలకు ఆశా కిరణం కనిపించనుంది..అలాగే, లబ్ధిదారులు పక్కా ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణంలో పారదర్శకత, నాణ్యత కచ్చితంగా పాటించాలన్నారు. ఇది ఒక చారిత్రక దశగా చెప్పవచ్చు. ప్రభుత్వ నిధులు నిజంగా అర్హులైన వారికి చేరేలా చర్యలు తీసుకుం టున్నాం. ప్రతి లబ్ధిదారుడూ తమ హక్కుగా మంజూరైన ఇల్లు నిర్మించుకునే వరకు అధికారులు పర్యవేక్షణ కొనసాగిస్తారు. ఈ కార్యక్రమానికి బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం కనిపించగా, తమ జీవితంలో కొత్త దశకు ఇది నాంది అని ఆనందం వ్యక్తం చేశారు..

## తోడుసు ఐలమ్మకు పూలతో నివాళి అర్పించిన సి పి ఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు మధు

**తొలి సమయం, ఇల్లందు.జులై,16.**



ఇల్లందు మండలం, పోలారం గ్రామ పార్టీ సీనియర్ నాయకుడు తోడుసు రామచంద్ర య్య మాతృ మూర్తి అయినా తోడుసు ఐలమ్మ కి సిపిఐ ( ఎం ఎల్)న్యూడెమోక్రసీ నాయకు లు ఘనంగా నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ నాయకుడు మధు మాట్లాడుతూ తన కుమారుడిని ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన, మాఫియా మూటలు దాడులు చేసిన ఏనాడూ కూడా భయపడకుండా ధైర్యం తో ఎదురు కున్నాడని, తన కుమారుడిని ఎర్రజెండా వైపే, ప్రతిఘటన రాజకీయం వైపు, నిలబడే విధంగా ఉండాలని, అవిధంగా కృషి చేసిన మాతృ మూర్తి కి విప్లవజోహార్లు అని తెలిపారు.తోడుసు రామ చంద్రయ్య కుటుంబనికి ప్రగాఢ సంతాప సానుభూతి ని తెలిపారు. ఈ కార్యక్రమం లో న్యూడెమో క్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, ఇల్లందు మండల కార్యదర్శులు పొడుగు నరసింహారావు, ఐ ఎఫ్ టి యు కొత్త గూడెం జిల్లా అధ్యక్షులు సారంగపాని,పోలారం గ్రామకార్యదర్శి కల్తీ సీతారాములు, ఇల్లందు మండల నాయకులు మోడెం వెంకన్న, మాజీ సర్పంచ్ సరోజన,దేవిజ, మాజీ ఎంపీటీసీ, మంగ్య, హార్జ, మంగీలాల్, లక్ష్మ నాయక్, పి వై ఎల్ రాష్ట్ర నాయకుడు మోతిలాల్, జరుపల రమేష్, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకుడు వీరన్న, రాందాస్ పాల్గొన్నారు.

## తెలంగాణలో వైఎస్ఆర్ సిపిని బలోపేతం చేస్తాం

**బచ్చన్నపేట జులై 16 తొలి సమయం న్యూస్**



జనగామ ఏ2009 సెప్టెంబర్ 2 వైయస్సార్ లేడు అనే వార్త ప్రతి వైయస్సార్ అభిమానులకు జీర్ణించుకోలేని పరిస్థితి అప్పటినుంచి నేను బొడ్డు ప్రవీణ్, జగనన్నకు ఒక సైనికుడిగా ఒక అభిమానిగా నా ప్రయాణం 2010 ప్రతాప్ రెడ్డి రాష్ట్ర యువజన నాయకుడు ఉమ్మడి తెలంగాణ ఆంధ్ర యువజన నాయకుడి సమక్షంలో 200 బైకు ర్యాలీ సుమారు 30 కిలోమీటర్లు బైకు రాలితో వెళ్లి వైఎస్ఆర్సిపిలో చేరాను అని అప్పటినుంచి వైయస్సార్ అంటే భక్తి జగనన్న అంటే వీరాభిమానం అప్పటి నుంచి ఎన్నో ఇబ్బందులు పోలీస్ కేసులు అవమానాలు భరిస్తూ ఏ రోజైనా జగనన్న నన్ను గుర్తిస్తాడని అనేక సేవా కార్యక్రమాలు, వైయస్సార్ వర్ధంతి జయంతి ఘనంగా నిర్వహించడం జరిగిందని జగనన్న పుట్టినరోజు వేడుకలు ఘనంగా జగనన్న పెళ్లిరోజు సందర్భంగా ఎంతోమందికి అన్నదాన కార్యక్రమం, వృద్ధులకు అనాధలకు పండ్లు ఇతర సామాగ్రి పంపిణీ చేయడం, ఇలాంటి కార్యక్రమాలు వారి యొక్క కుటుంబం పై ఉన్న అభిమానంతో నిర్వహించామని, జనగామ నుండి వైయస్సార్ ఘాట్ వరకు సైకిల్ యాత్ర పాదయాత్ర నిర్వహించామని, తెలంగాణలో పార్టీ లేదని కొంతమంది ఎగతాళి చేసిన సేవా కార్యక్రమాలునిర్వహిస్తున్నామని, జగన్ అన్న ఆశీస్సులతో జనగాం నియోజవర్గం లలోని జడ్పిటిసి ఎస్సీ రిజర్వేషన్ ఎక్కడ వచ్చిన పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని,వైయస్సార్ కుటుంబ సభ్యుల అభిమానులు అందరి సపోర్టుతో జడ్పిటిసి ఎన్నికల్లో గెలిచి వైయస్సార్ కుఅంకితం చేస్తామని ప్రజల ఆశీస్సులు దేవిని ఆశీస్సులు వైఎస్ఆర్ ఆశీస్సులు ఉండాలని జనగాం జిల్లా ప్రజలుతనకు మద్దతు ఇవ్వాలని కోరారు.

# విజ్ఞానవంతమైన సమాజానికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయి

## డిప్యూటీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

**తొలి సమయం మహబూబాబాద్, జూలై.16:**
బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని (ఎన్ ఐ సి) మీటింగ్ హాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విజ్ఞానవంతమైన సమాజానికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయని, గ్రంథాలయాల అభివృద్ధి ,గ్రంథాలయ పన్ను పై ఆధారపడి ఉంది కాబట్టి, జిల్లాలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు వసూలు చేసినటువంటి గ్రంథాలయ పన్ను ఎప్పటికప్పుడు, జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించి, జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి దోహదపడాలని అధికారులతో అన్నారు. జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి కోసం అధికారుల సహకారంతో పాటు ,ప్రజల భాగస్వామ్యం మహా దాతల ,దాతృత్వం, ఔదార్యం ఎంతైనా అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాల అభివృద్ధి కోసం సహకరించి, విజ్ఞాన వంతమైన, సమాజం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి



శ్రీలత, మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్ ,మరిపెడ మున్సిపల్ కమిషనర్ విజయ్ ఆనంద్, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్ నిరంజన్, తొర్రూరు మున్సిపల్ కమిషనర్. వి., శ్యాంసుందర్, జిల్లా ఆడిట్ అధికారి మాన్వి జగన్, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ లావణ్య, సీనియర్ ఆడిటర్ సంపత్, కే దేవేందర్, రుద్రారపు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 30పడకల హాస్పిటల్ కు గోదాముకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



**తొలి సమయం పెబ్బేరు**
గత బిఆర్ఎస్ పాలనలో ఎన్నోసార్లు ఇక్కడ ఉన్న మంత్రికి వినతి పత్రాలు ఇచ్చిన కూడా దీని గురించి పట్టించుకోలేదు పెబ్బేరుకు చెందిన మాజీ సర్పంచి శ్రీమతి శ్రీ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్ గారు గతంలో మంత్రులకు ఎమ్మెల్యేలకు ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇచ్చిన ఎన్నో విధాలుగా పెబ్బేరుకు హాస్పిటల్ మంజూరు కావాలని కోరారు అయినా గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదుకానీ ఇప్పుడు వచ్చిన మన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే మేఘ రెడ్డి చొరవతో గెలిచిన వెంటనే పెబ్బేరు కు 30 పడకల హాస్పిటల్ మంజూరు చేయించారు కావున పెబ్బేరు మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు శ్రీమతి శ్రీ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్ గారు తెలియజేశారు. పెబ్బేరుకు త్వరలోనే సంతస్థలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ మినిస్టర్ దగ్గర ఫైల్ ఉంది త్వరలోనే క్లియర్ అవుతుంది అయిన తర్వాత పెబ్బేరు సంతలోని రెండు రోజులు సంతులోనే ఉండి కంచ చేయడం జరుగుతుంది అలాగనే పెబ్బేరు రెవెన్యూ డివిజన్ కావటం జరుగుతుంది ఆయన తెలిపారు

# 17న వన మహోత్సవం, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం

## మంత్రులు పొంగిలేటి, సీతక్క హాజరు

**తొలి సమయం, ఇల్లందు. జూలై,16.**
డి ఆర్ డి ఓ, ఐకెపి ఉద్యోగులు ,గ్రామపంచాయతీ సెక్రటరీ లు, ఈజీఎస్ ఉద్యోగులతో ఈనెల 17న తేదీన వనమహోత్సవం, ఉందిరా మహిళా శక్తి కార్యక్రమం ఇల్లందులో జరగనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా డి ఆర్ డి ఓ జెకె సింగరేణి స్కూల్ గ్రౌండ్, వ్యవసాయ మార్కెట్ ఏరియా స్థలం పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమా నికి పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ,ధనసరి సీతక్క రెవెన్యూ ,హౌసింగ్ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కార్యక్రమానికి హాజరవుతున్నం దున అందరూ ఉద్యోగులతో సన్నాహక సమావేశం విజయవంతం చేయాలని డి ఆర్ డి ఓ కోరారు. ఈ కార్యక్రమంలో ఎ పి ఎం దుర్గారావు, ఎం పి ఓ



చిరంజీవి, ఈజీఎస్ ఏపీవో శంకర్, డీపీఎం సమ్మక్క, టేకులపల్లి రవికుమార్, రెండు మండలాల ఐకెపి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సెల్లు ఫోన్ ల వాడకం పెద్దలలో, పిల్లల్లో,వ్యసనంగా మారుతుంది



**తొలి సమయం దంతాలపల్లి జూలై 16**
జూదం, మద్యపానం, ధూమపానం, తంబాకు పాన్ లా వాడకం మనుషులలో ఏ విధంగానైతే వ్యసనంగా మారుతుందొ, అదేవిధంగా చిన్నచితకా వయసుతో సంబంధం లేకుండా , ప్రతి ఒక్కరూ చరవాహిని వాడకం ఈ రోజులలో సర్వసాధారణంగా, వారి వారి జీవితంలోకి భాగస్వామిగా చేరిపోయింది, సమయం సందర్భం అంటూ ఏమీ లేకుండా, ప్రతి ఒక్కరూ ఉదయం నుండి పడుకునే వరకు చరవాహినిలలో వచ్చే వీల్స్ షాట్స్ చూడండి పొద్దు గడవని రోజులు వచ్చేశాయి, ఎక్కడ చూడండి, ఎవరిని చూడండి, ఇప్పుడు చూడండి చీటీలోని లీనమైపోయి కనిపిస్తున్నారు, ఫేస్బుక్ ,యూట్యూబ్, ఇంస్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికలకు పోతున్నారు, ఒకసారి ఈ వీల్స్ లేదా షార్ట్స్ ప్రపంచంలోకి వెళ్లామంటే.. వరుస పెట్టి ఎన్ని చూస్తామో మనకే తెలియదు. ఈ షార్ట్ వీడియోలు మనల్ని ఎందుకు ఇంతలా కట్టిపడేస్తున్నాయి? ఎందుకంటే అవి మనల్ని నవ్విస్తాయి. కవిస్థాయి. కబుర్లు చెబుతాయి. ఇవి కొద్దిపాటి సెకండ్లలో నిమిషాలలో టిడిపి తో ముగిస్తాయి, ఒకప్పుడు కాలక్షేపంతో మొదలైన ఈ వీక్షన ఇప్పుడు ఓ వ్యసనంలా మారింది.
ఇట్టి వ్యసనం వలన ఆర్థిక నష్టాన్ని కూడా పట్టించుకోని మానసిక స్థితి.. క్రమంగా మెదడు కూడా దారి తప్పే ప్రమాదం ఉందని పలు అధ్యయనంలో సూచిస్తున్నాయి.

**ఊట బావి లాంటివి**
షార్ట్బిఫామ్ వీడియోలు ఊట బావుల వంటివి. స్క్రోలింగ్ చేయటానికి ఓపిక ఉండాలి కానీ వాటిల్లో అంతులేని కంటెంట్ ఉంటుంది. ఆ కంటెంట్ కూడా మనకు నచ్చేలా, మనకు సంబంధించిన విషయమని అనిపించేలా ఉంటుంది. వాటి వల్ల మనకు తక్షణమానసిక సంతృప్తి లభిస్తుంది. అదొక తీరని దాహం అవుతుంది. దీంతో మెదడు ఒత్తిడికి గురై, మానసిక రోగులుగా మారే స్థితి ఉందని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి,

**మొబైల్ తో కాలం వృథా**
ఈ రోజులలో సెల్ ఫోన్లు ఎక్కువగా యువత పై ప్రభావం ఎక్కువగా సూచిస్తున్నాయి, ఒకప్పుడు సమయాన్ని పుస్తక పఠనంతో గడిపే యువత, ఇప్పుడు చాలా బాగాన్ని సెల్ఫోన్ స్క్రీన్ ముందు గడుపుతున్నారు, పుస్తకాలు మన మనసుకు ఆహారం లాంటివి. అవి జ్ఞానాన్ని పెంపొందిస్తాయి, బావ జాలాన్ని విస్తరిస్తాయి, ఊహ శక్తిని అభివృద్ధి చేస్తాయి, కానీ ఈ పుస్తకాల స్థానాన్ని ఇప్పుడు మొబైల్ ఫోన్లు తీసుకుంటున్నాయి. సోషల్ మీడియా, గేమ్స్ ,వీడియోలు ,చాటులుబిఇవే యువతను ఆకర్షిస్తున్న ముఖ్యమైన అంశాలు, ఒక చిన్న పిల్లవాడి నుంచి పెద్ద శాస్త్రవేత్త వరకు అందరు పుస్తకాల ద్వారా నేర్చుకుంటారు, పుస్తకాలు ఇచ్చే విజ్ఞానం శాశ్వతం. టీవీ ,మొబైల్, ఇంటర్నెట్ ,ద్వారా వచ్చే సమాచారం తాత్కాలికం.
మొబైల్ వాడకం వల్ల విద్యార్థులు పెద్దలు దృష్టిని కోల్పోతున్నారు, చదవడం మీద ఆసక్తి తగ్గిపోతుంది, పుస్తకాల పై ఆసక్తి తగ్గిన కొద్దీ, సాహిత్య అభిరుచి, భాషా నైపుణ్యం తగ్గిపోతున్నాయి, పుస్తక పఠనం వల్ల ఎన్నో విషయాలను నేర్చుకుంటాముబిచరిత్ర, విజ్ఞానం, సాహిత్యం ,నైతికత ,మొదలైన వన్ని పుస్తకాల ద్వారా మనకు చేరుతాయి.

**విద్యార్థులు సెల్ ఫోన్ వాడగానే నియంత్రించుకోవడం చాలా ముఖ్యం**
విద్యార్థులు సెల్ఫోన్ వాడకాన్ని నియంత్రించుకోకపోతే, ఇది చదువుపై శ్రద్ధ లేకుండా, నిద్ర మానసిక స్థిరత్వం ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. కాబట్టి, విద్యార్థుల కోణంలో ప్రత్యేకంగా మొబైల్ వాడకాన్ని తగ్గించి ,పుస్తక పఠనం పై శ్రద్ధ చూపించాలి, యువత మళ్లీ పుస్తకం చదవడం శాశ్వతమైన జ్ఞానాన్ని ఇస్తుంది, మొబైల్ వినియోగం తాత్కాలిక ఆనందాన్ని ఇస్తుంది, ఇది గ్రహించిన యువత పుస్తకాల వైపు మొగ్గుచూపాలి.

# ఫోటోగ్రాఫర్ల కు అండదండగా ఉంటా

## ఎమ్మెల్యే మేఘారెడ్డి



**తొలి సమయం.. వనపర్తి జులై 16**
వనపర్తి జిల్లా వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఫోటోగ్రాఫర్లందరికీ తాను ఎల్లవేళలా అండగా ఉంటారని ఎలాంటి సమస్య అయినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి పట్టణంలోని ఎం వై ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఫోటోగ్రాఫర్లకు సంఘం తరఫున అందించే రాష్ట్రస్థాయి గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఫోటోగ్రాఫర్లందరికీ తాను ఎల్లవేళలా అండదండగా ఉంటానని ఫోటోగ్రాఫర్ల సంఘానికి కావలసిన సంఘ భవన నిర్మాణాన్నీ త్వరలోనే ఏర్పాటు చేసుకుందామని ఎమ్మెల్యే అన్నారు.సోనీ కంపెనీ తరఫున నియోజకవర్గ పరిధిలోని ఫోటోగ్రాఫర్లకు వీడియో గ్రాఫర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం అభినందనీ యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల సంఘం నాయకులు, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చందాపూర్ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**తొలి సమయం. వనపర్తి. జులై 16**
వనపర్తి పట్టణం నుంచి చందాపూర్ గ్రామం వరకు నిర్మించే రోడ్డు నిర్మాణాన్ని బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరిశీలించారు. బి శ్రీనివాసపురం వరకు నిర్మించే సిసి రోడ్డు పనులను నాణ్య వంతంగా చేపట్టాలన్నారు రోడ్డు వెడల్పును తగ్గించకుండా చూడాలని సూచించారు. స్థానిక నాయకులు అధికారులతో సమన్వయమై పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని గ్రామస్తులకు రాకపోకులకు ఇబ్బంది రాకుండా చూడాలన్నారు. కార్యక్ర మంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకుల మహేష్, స్థానిక మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ, బ్రహ్మం చారి, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూభారత్ చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించండి

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**తొలి సమయం. వనపర్తి.. జూలై 16**



భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో తహశీల్దార్ల, డిటీ లు, ఆర్ ఐ, ఆపరేటర్లతో రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారం పై సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా ఎన్ని దరఖాస్తులు పరిష్కారమయ్యాయి ఇంకా ఎన్ని పెండింగ్లో ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలని ఆదేశించారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ఆగస్టు 15 నాటికి ఏ ఒక్క దరఖాస్తు పెండింగ్ లేకుండా చూసుకోవాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు. అందువల్ల వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేసుకొని అవసరమైన వారికి వెంటనే నోటీసులు పంపించాలని సూచించారు. ప్రజలు దరఖాస్తు చేసిన సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని, నూతన భూభారతి చట్టం మేరకు సమస్యలు తక్షణమే పరిష్కరించాల్సిందిగా సూచించారు. చాలా దరఖాస్తులు తహసిల్దార్ లాగిన్ లోనే పరిష్కరించవచ్చుని వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఆర్డీఓ లాగిన్ కు పంపించాల్సింది ఆర్డీఓ కు మిగిలినవి కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు. అన్ని దరఖాస్తులకు తప్పకుండా రికార్డులు పెట్టాలని, ఒకవేళ ఏదైనా దరఖాస్తును తిరస్కరించాల్సి ఉంటే స్పీకింగ్ ఆర్డర్ ద్వారా తిరస్కరించి దరఖాస్తు దారుకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులను పరిష్కరించే ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తాసిల్దార్లు, డిటీ లు, ఆర్ ఐ, ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ ఓబీసీ సలహా మండలిలో మంత్రి కొండా సురేఖ

**తొలి సమయం వరంగల్ జూలై 16**
కర్ణాటక బెంగళూరులో జరుగుతున్న సమావేశంలో తెలంగాణ బీసీ చట్టంపై వివరాలు వెల్లడించనున్న మంత్రి బెంగళూరు, కర్ణాటక కర్ణాటకలో జరుగుతున్న అఖిల భారత కాంగ్రెస్ పార్టీ (ఏఐసీసీ) ఓబీసీ సలహా మండలి సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆమె తెలంగాణలో చేపట్టిన ముఖ్యమైన బీసీ పక్షపాత నిర్ణయాలను ప్రతిపాదించనున్నారు. ముఖ్యంగా: రాష్ట్రంలో కుల గణన చేపట్టిన విధానం బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల పెంపు దీనికి సంబంధించి ఇటీవల జరిగిన కేబినెట్ తీర్మానం వంటి అంశాలను ఓబీసీ అడ్వైజరీ కౌన్సిల్ లో లేవనెత్తనున్నారు. తెలంగాణ ప్రభుత్వ తీరును జాతీయస్థాయిలో గుర్తింపజేసే ఈ ఆవకాశాన్ని మంత్రి సురేఖ వినియోగించుకుంటున్నారు.



# కొండమీది అనంతమ్మ మృతి పట్ల సానుభూతి వ్యక్తం చేసిన నీలారపు రంజిత్ కుమార్

**కొండమీది రాజన్ బాబు ను పరామర్శించిన దుర్గేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్**

తొలి సమయం వరంగల్ జూలై 16
వరంగల్ తూర్పు నియోజకవర్గం 40వ డివిజన్ ఉర్సు బొడ్రాయి ప్రాంతానికి చెందిన కన్నతల్లి ఫౌండేషన్ మరియు వృద్ధాశ్రయము చైర్మన్, న్యూస్ తెలంగాణ విలేఖరి కొండమీది రాజన్ బాబు తల్లి కొండమీది అనంతమ్మ ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఈ వార్త తెలుసుకున్న దుర్గేశ్వర స్వామి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ నీలారపు రంజిత్ కుమార్ మంగళవారం సాయంత్రం వారి నివాసానికి వెళ్లి కొండమీది రాజన్ బాబు ను వ్యక్తిగతంగా పరామర్శించారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ "తల్లి మరణం ఎవరికి అయినా తీరని లోటు. ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని కోరుకుంటున్నాను. మీ కుటుంబానికి నేను ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని అన్నారు.



# డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ వరంగల్ ఆకస్మిక సందర్శన

**టీజీఎంఆర్ఎస్ జూనియర్ కళాశాల, వరంగల్ బాయ్స్ -1 ను సందర్శించిన రమేష్ తానుగుల**

**తొలి సమయం వరంగల్ జూలై 16**
ఈ రోజు మా సంస్థను డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ వరంగల్ రమేష్ తానుగుల ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా వారు వంటగది, భోజన మందిరం, సరుకుల గది, డార్మిటరీలు (నిద్రించు గదులు), మరుగుదొడ్లు వంటి ప్రతి విభాగాన్ని జాగ్రత్తగా పరిశీలించారు. అలాగే విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ, వారి మెనూ అమలు, లభ్యమవుతున్న సదుపాయాలు, విద్యార్థుల సంతృప్తి స్థాయిని తెలుసుకునే ప్రయత్నం చేశారు.

**ఈ సందర్శనలో వారు ముఖ్యంగా పరిశీలించిన అంశాలు:**
ప్రవేశాలు మరియు హాజరు: ప్రవేశాల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి: విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతూ, సమయానికి వైద్యం, పరిశీలన అవసరమని పేర్కొన్నారు. జూజు% (కలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ - %××/బీజుజు%): ఈ విభాగం నిర్వహణ, మద్దతు వ్యవస్థలను సమీక్షించారు. క్యాంపస్‌లో హరిత పర్యావరణం: మొక్కల పెంపకం, పచ్చదనం పట్ల ప్రోత్సాహం చూపిస్తూ ప్రశంసలు అందించారు.

**సూచనలు అభిప్రాయాలు:**
విద్యా సంస్థ సమగ్రంగా సంతృప్తికరంగా పనిచేస్తుందని అభిప్రాయపడిన రమేష్, డార్మిటరీలలో మరింత శుభ్రత మరియు పరిశుభ్రత నిర్వహించాలంటూ హౌస్‌కీపింగ్ సిబ్బందికి స్పష్టమైన సూచనలు ఇచ్చారు.అలాగే స్టాఫ్ నర్స్ మరియు హౌస్‌కీపింగ్ టీం తో పలుకరిస్తూ, మరింత మెరుగుదలకు కొన్ని విలువైన సూచనలు పంచుకున్నారు.మేము రమేష్ తానుగుల చేసిన సందర్శన, సమీక్ష, సూచనల కోసం మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. జి.బిక్షపతి ప్రిన్సిపాల్ టీజీఎంఆర్ఎస్ జూనియర్ కళాశాల వరంగల్ బాయ్స్-1 డీఈఓ హమీద్, సర్వర్ మోహియోద్దీన్ ఘాజి కౌన్సిలర్ టీచింగ్ స్టాఫ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.




# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తొలి సమయం వరంగల్ జూలై 16**
గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ రాంపూర్ గ్రామ పరిధిలో 6కోట్ల 34లక్షలతో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్లు, త్రాగు నీటి పైప్ లైన్, వాటర్ సంప్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులకు గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రాంపూర్ గ్రామ అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడా లేని విధంగా 2కోట్ల రూపాయలతో ప్రధాన రహదారి నుండి రాంపూర్ గ్రామం వరకు డబుల్ లైన్ సిసి రోడ్డు నిర్మాణం చేసుకున్నామని అన్నారు. రాంపూర్ గ్రామంలో ప్రతీ గల్లీలో సిసి రోడ్డు, డ్రైన్ల నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామంలో త్రాగు నీటి సమస్య పరిష్కారానికి కోటి 24లక్షలతో సంప్ నిర్మాణం చెసుకుంటున్నట్లు వివరించారు. గ్రామంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ఇప్పించే బాధ్యత నాదని స్పష్టం చేశారు. ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని సూచించారు.రాంపూర్ మరియు స్టేషన్ పెండ్యాలలో స్మశాన వాటికలు కావాలని, మేయర్ ప్రత్యేక దృష్టితో మంజూరు చేయాలనీ కోరారు. గ్రామానికి, గ్రామ ప్రజలకు ఉపయోగపడే పనికి గ్రామస్తులు సహకరించాలని తెలిపారు. ఏ ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందో ప్రజలు గమనించాలని పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం పై 8లక్షల కోట్ల అప్పులు ఉన్నా వాటికీ మిత్తిలు కడుతున్న పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తుందని అన్నారు. మహిళకు ఫ్రీ బస్ సౌకర్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సబ్సిడీ, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను అందిటున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని పేద వర్గాల ఆకలిని గుర్తించి వారికీ కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు 13వేల 500కోట్ల రూపాయల ఖర్చుతో 3కోట్ల 10లక్షల మందికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.పేదలందరికి ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణానికి 22వేల 500కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. అందులో భాగంగానే నియోజకవర్గానికి 3500 ఇల్లు వచ్చాయని,ఈ రోజు ఏ గ్రామానికి వెళ్లిన పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కనిపిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా వస్తాయని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఎవరూ కూడా పథకాల అమలులో ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులతో పాటు కేవలం 9రోజులలోనే 64లక్షల మంది రైతుల ఖాతాలలో 9వేల కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. 25లక్షల మందిరైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలకు 500రూపాయల బోనస్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమ ప్రభుత్వంగా, పేదవర్గాల ప్రభుత్వంగా పని చేస్తోందని పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, డిప్యూటీ కమిషనర్, ఈఈ, డిఈ ఇతర బల్దియా అధికారులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కార్మిక సంఘం కమిటీ సభ్యులకు సన్మానించిన

**పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ నాయకుల**




**తొలి సమయం పెబ్బేరు**
పెబ్బేరు మున్సిపాలిటీలో మున్సిపల్ నూతన కార్మికుల సంఘం ఎన్నుకున్న సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో మణికంఠ నూతన కమిటీ సభ్యులకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎం.డి అఫ్రోజ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కార్యవర్గం మున్సిపల్ కార్మికుల సమస్యల పై పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ ఉప అధ్యక్షుడు జాకీర్, ఎంఐఎం పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు జయరాజ్, జనరల్ సెక్రెటరీ అమెర్, మధు, అంజి, తదితరులు పాల్గొన్నారు



## కొత్త బజారు పిన్ కోడ్ మారింది..

**తొలి సమయం, మహబూబాబాద్ జులై 16:**
మానుకోట కొత్త బజారు (న్యూ ఆబాది )పిన్ కోడ్ మారినట్లు సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ ఎండి నయీముద్దీన్ ఓ ప్రకటనలో తెలియజేశారు ఇప్పటివరకు ఉపయోగిస్తున్న 56101 పిన్కోడుకు బదులుగా 56 102 పిన్కోడ్ ఉపయోగించాల్సిందిగా తెలియజేశారు. ఇటీవల వచ్చిన సాంకేతిక మార్పుల వల్ల ఉత్తరాల డెలివరీ జాప్యం తగ్గించుటకు పిన్ కోడ్ మార్పు అవసరం ఉందని, ముఖ్యంగా మహబూబాబాద్ కొత్త బజార్ ప్రజలు వ్యాపారస్తులు ఉద్యోగులు మరియు అన్ని వర్గాల ప్రజలు దీనిని గమనించి 56102 పిన్నును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మాజీ సర్పంచ్ పాపన్న నాయుడు కి ఘన నివాళి



**తొలి సమయంపెబ్బేర్**
పెబ్బేరు మండలం గుమ్మడం మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు పాపన్న నాయుడు కి %దీ=చా% మండల శాఖ వనం రాములు ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.ఈ రోజు ఉదయం గుమ్మడం గ్రామం లో ఆయన నివాసానికి చేరుకొని పూలమాలలు వేసి నివాళులర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.. నివాళులు అర్పించిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కర్రేస్వామి %దీ=చా% సీనియర్ నాయకులు పెద్దింటి వెంకటేష్ సాయినాథ్ మొగులన్న మధు నరసింహ నాయుడు రఘు గ్రామ %దీ=చా% నాయకులు పాల్గొన్నారు.

## 32 కిలోల గంజాయి పట్టివేత



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 16**
లక్ష్మిదేవిపల్లి విశ్వసనీయ సమాచారం మేరకు లక్ష్మిదేవిపల్లి ఎస్సై జి. రమణ రెడ్డి తన సిబ్బందితో కలిసి లోతువాగు అటవి ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో టిఎస్04 యూఈ 4225 ఆటోలో మహబూబాబాద్, రంగసాయపేటకు చెందిన బండి వెంకటేశ్వర్లు ను పట్టకున్నారు. అతని వద్ద నుంచి సీలేరు నుండి తెస్తున్న 15 లక్షల విలువైన 31.93 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని అతనిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమణ రెడ్డి తెలిపారు. మండలంలో ఎవరైన సరే నిషేధిత గంజాయి, మాదకద్రవ్యాలు కలిగి ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు, మానవ మనుగడకు చెట్లు ఎంతో ముఖ్యం అని జాతీయ గణాంక కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ పద్మనాభ స్వామి అన్నారు



**తొలి సమయం వరంగల్ జూలై 16**

జాతీయ గణాంక కార్యా లయం 75 వ వార్షికోత్సవ సందర్భంగా భారత ప్రభుత్వము యొక్క జాతీయ గణాంక కార్యాలయము అసిస్టెంట్ డైరెక్టర్ పద్మనాభ స్వామి వరంగల్ సిబ్బంది తో కలిసి ఈరోజు హనుమకొండలో లష్కర్ బజార్ యందు ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల ప్రాంగణములో రావి, నేరేడు, వేప వంటి నీడనిచ్చే చెట్ల కోసము, వాటి మొక్కలను నాటి, వారి సామాజిక బాధ్యతను చాటుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడ, అనంత జీవుల మొనగడకు చెట్లు ఎంతో ముఖ్యమైనదని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములోసీనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్లు శ్రీ బిక్రమ్ సింగ్, శ్రీ శ్రవణ్ మొదలగు అధికారులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుల కు జ్ఞాపికగా గోడ గడియారమును బహుకరించారు.

## కాంగ్రెస్ పార్టీ కుటుంబాలకు అండగా ఉంటాం

**మహ-బాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు ఎదల్ల యాదవ రెడ్డి**

**తొలి సమయం. నెల్లికుదురు జూలై 17**



నెల్లికుదురు మండలంలోని మెచరాజుపల్లి గ్రామంలో ఒకే రోజు రెండు కుటుంబాల్లో విషాదకర సంఘటనలు చోటు చేసుకున్నాయి. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న డయాలడీస్ పెషేంట్ పెద్దగాని రమేష్ గారి తండ్రి పెద్దగాని శ్రీహరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరణించడం బాధాకారం. తాళ్లపల్లి యాదగిరి కూడా అనారోగ్య కారణాలతో మరణించడం బాధాకారం. స్వగృహం నందు యాదగిరి గారి పార్థివ దేహానికి పూల మాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. మరణించిన వారి కుటుంబలనకు అండగా ఉంటామని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎదల్ల యాదవ రెడ్డి గారు అభయం ఇచ్చారు. వారి వెంట మండల మాజీ జడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు గారు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ గారు, మదనతుర్తి మాజీ సర్పంచ్ వలబోజు వెంకటేశ్వర్లు మాజీ గోగుల మల్లన్న గారు, మెచరాజుపల్లి మాజీ సర్పంచ్ దేవేందర్ రావ్, మట్ట వెంకటరెడ్డి, పెరుమాండ్ల జగన్ గార్లు, మెచరాజుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పసుపులేటి సేవలను గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయం చైర్మన్ గా పసుపులేటి వీరబాబు**

**రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ఆశీస్సులతో**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 16**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించి తనకంటూ ఒక ప్రత్యేక రాజకీయ ఒరవడిని సృష్టించుకుని కృషి, పట్టుదలతో అంచెలంచెలుగా ఎదుగుతూ, నేడు జిల్లా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న భద్రాద్రి జిల్లా కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పసుపులేటి వీరబాబు గ్రంథాలయం చైర్మన్ గా నియమితులయ్యారు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన తుది జాబితాలో గ్రంథాలయ చైర్మన్గా నియమిస్తూ కాంగ్రెస్ పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పసుపులేటి వీరబాబు జిల్లా స్థాయిలో బీసి నేతగా మంచి పేరు సంపాదించారు. కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ లో శూన్యత ఏర్పడినప్పుడు కార్యకర్తలకు అండగా నిలిచి అధిష్టానం దృష్టిని ఆకర్షించారు. అధిష్టానం పిలుపునిచ్చిన అనేక కార్యక్రమాలను విజయవంతం చేశారు. జిల్లా నాయకులు రాష్ట్ర నాయకుల మాటలకు విలువనిచ్చి పార్టీ నిర్దేశించిన అభ్యర్థులకు ప్రచారం చేసిన నిబద్ధత ఆయనది. తాజాగా జిల్లాలో ఆయనకు మళ్లీ స్థానం లభించడం పట్ల కాంగ్రెస్ పార్టీలో హర్షం వ్యక్తం అవుతుంది. రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి పట్టుబట్టి తనకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి ఇప్పించారు అని పదవి రావడం గురించి స్పందించిన పసుపులేటి వీరబాబు సీఎం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్రావు లకు ధన్యవాదములు తెలిపారు.

# ఆయిల్ పామ్ పంట సాగుతో అధిక లాభాలు

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**వేలేరు మండలం గుండ్ల సాగర్ గ్రామంలో ఆయిల్ పామ్ పంట మొదటి కోత ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**

**తొలి సమయం వరంగల్ జూలై 16**

హనుమకొండ ఆయిల్ పామ్ పంట సాగుతో అధిక లాభాలు ఉన్నాయని, రైతులు ఈ పంటను సాగు చేసేందుకు ముందుకు రావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలం గుండ్ల సాగర్ గ్రామంలో 12 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న మంద సారంగపాణి అనే రైతు తన పంట క్షేత్రంలో ఆయిల్ పామ్ గెలల మొదటి కోత కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, అధికారులు, స్థానిక రైతుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటకు ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు. మిగతా పంటల కంటే ఆయిల్ పామ్ పంటకు రైతులకు మంచి గిట్టుబాటు అయ్యే ఆదాయం లభిస్తుందన్నారు. వరి, ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా తక్కువ ఖర్చుతో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తూ అధిక ఆదాయాన్ని పొందవచ్చు అని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహకాలు ఉన్నాయని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ పంట సాగుతో స్థిరమైన ఆదాయం రైతులకు లభిస్తుందన్నారు. అకాల వర్షాలు వడగండ్లు, కోతుల బెడద,పందుల బెడద ఈ పంటపై ప్రభావం చూపదని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్న రైతులను ఆదర్శంగా తీసుకొని మిగతా రైతులు ఆ పంట సాగు దిశగా ముందుకు సాగాలన్నారు. వరి సాగులో నీటి వినియోగం ఎక్కువ అని, అదే ఆయిల్ పామ్ పంట సాగులో నీటి వాడకం తక్కువగా ఉంటుందన్నారు. అధిక విస్తీర్ణంలోఆయిల్ పామ్ పంటను సాగు చేసిన రైతు మంద సారంగపాణిని కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ గెలల కోత



కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కొబ్బరికాయను కొట్టి ప్రారంభించారు. పంట కోతను పరిశీలించారు. ఆయిల్ పామ్ పంటను సాగుచేసిన రైతు మంద సారంగపాణి కి కలెక్టర్ చేతుల మీదుగా చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల ఉద్యాన శాఖ అధికారులు అనసూయ, శ్రీనివాసరావు,జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, హనుమకొండ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి సుస్మిత, కే ఎన్ బయోసైన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జిల్లా మేనేజర్ రంజిత్ కుమార్, తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, వ్యవసాయ అధికారులు, వేలేరు, ధర్మసాగర్ భీమదేవరపల్లి, హసన్ పర్తి,ఐనవోలు, కాజీపేట, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాలకు చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

# మంచి ఆరోగ్యానికి పోషకాహారం తీసుకోవాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో టీబీ పేషంట్లకు న్యూట్రిషియన్ కిట్లను పంపిణీ చేసిన కలెక్టర్**

**తొలి సమయం వరంగల్ జూలై 16**

హనుమకొండ క్షయ వ్యాధిగ్రస్తులు చికిత్స సమయంలో పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మనుస్ హెల్పింగ్ హ్యాండ్ ఫర్ ఆర్ఫన్ చిల్డ్రన్ సంస్థ వారి సహకారంతో 20 న్యూట్రిషియన్ కిట్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా టీబీ పేషంట్ల కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి తో బాధపడే వారు సమయానుకూలం గా మందులను వేసుకోవాలని, అలాగే చక్కటి పోషక విలువలతో కూడినటువంటి ఆహారం తీసుకోవడం వల్ల క్షయ వ్యాధి నుండి త్వరగా కోలుకుంటారని అన్నారు. అలాగే స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకోవడానికి ముందుకు రావాలని వారికి చికిత్స సమయంలో పోషణ సహకారంను అందించినట్లయితే సమాజంలో క్షయ వ్యాధిని నియంత్రించడం సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ క్షయ వ్యాధి లేని సమాజాన్ని నిర్మించాలని దానికి అందరి సహకారం అవసరమని ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ




అధికారి డాక్టర్ హిమబిందు, మాస్ మీడియా అధికారి అశోక్, ప్రసన్నకుమార్, మనుస్ హెల్పింగ్ హ్యాండ్ ఫర్ ఆర్ఫన్ చిల్డ్రన్ సంస్థ మహేష్,జిల్లా టిబి కోఆర్డినేటర్లు సుష్మ , నగేష్, సూపర్వైజర్ విజయ్ హెల్త్ విజిటర్ అంజమ్మ సునీత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు పరామర్శ

**తొలి సమయం వరంగల్ జూలై 16**

బీజేపీ నాయకుడు వేల్పుల నందు యాదవ్ తండ్రిగారు వేల్పుల సంతోష్ యాదవ్ ఇటీవల మరణించగా, నేడు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన వారు బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ "ఇలాంటి విషాద సమయంలో పార్టీ పరంగా మాత్రమే కాక, వ్యక్తిగతంగా కూడా మేము కుటుంబానికి అండగా ఉంటాం. వారి తండ్రి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారు.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు:**

బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ (స్థానిక కార్పొరేటర్) కందిమల్ల మహేష్ (ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు) మందా శ్రీనివాస్ (జిల్లా కార్యదర్శి) తాళ్లపెల్లి అర్జున్ (మండల అధ్యక్షుడు) అంకాల జనార్ధన్ (డివిజన్ అధ్యక్షుడు) ఇనుముల అరుణ్ (నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్) గొర్రె కోటి (ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి)తీగల అమర్, గోల రాజు కుమార్, తాళ్లపెల్లి



రమేష్, నరేష్, ఇనుముల రాజు, ఎరబాక హరీష్, మున్నా తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మహిళా నాయకత్వ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**తొలి సమయం వరంగల్ జూలై 16**

కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో మహిళలను రాజకీయంగా చైతన్యపరచి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ప్రత్యేకంగా "అధినేత్రి - ఆలోచన! అధ్యయనం! ఆచరణ!" మహిళా నాయకత్వ శిక్షణ శిబిరం హంటర్ రోడ్డులోని %ణ% కన్వెన్షన్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారు,రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళలు రాజకీయ రంగంలోకి వస్తేనే సమాజం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, నాయకత్వం చూపే మహిళలకు మార్గదర్శిగా నిలుస్తుందని చెప్పారు. మహిళలు సమస్యలను లోతుగా అధ్యయనం చేసి, ఆచరణలోకి తేవడం ద్వారా సమాజం మెరుగుపడుతుంది. అలాంటి నాయకులను తయారు చేయడం కోసం ఈ శిక్షణ శిబిరం అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పసునూరి దయాకర్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ వి శ్రీనివాస్ రావు,జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ,యువజన మహిళా కాంగ్రెస్ నాయకురాలు సాగరిక,శ్వేత,మహిళా కాంగ్రెస్ నేతలు, మహిళా మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101